నాగులుప్పలపాడు నూతన ఎస్ఐగా జి.ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు నూతన ఎస్సైగా జీ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నాగులుప్పలపాడు ఎస్సైగా పని చేసిన వైవి రమణయ్య ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఒంగోలు ఎస్‌బికి అటాచ్ చేశారు. ఎస్సై జీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించనునట్లు పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విధుల్లో భాగంగా దూకుడుగా ప్రవర్తించొద్దని ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

నూతన ఎస్ఐని కలిసిన షేక్ బుజ్జి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్ పురం నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా నియమితులైన అనీల్‌కుమార్‌ను వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బుజ్జి మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ సీఎస్ పురం మండలం మంచి మండలమని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో మెలగవచ్చని ఆయన సూచించారు. అదే విధంగా తనను కలిసిన బుజ్జికి ఎస్ఐ అనీల్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుజ్జి మిత్రులు షేక్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

మల్లాలమ్మ గుడిలో ప్రత్యేక ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : మేదర కులస్తుల ఆరాధ్య దైవం మల్లాలమ్మ జాతరను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. మండల వైసీపీ యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి మండల యూత్ అధ్యక్షులు, ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, పట్టణ వైసిపి అధ్యక్షులు షేక్ చాంద్ భాషాలు ఈ జాతర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మల్లాలమ్మ ఆశీస్సులును కోరారు. అనంతరం గుడి కమిటీ చిరు సన్మానం చేసి సత్కరించారు. గుడి కమిటీ సభ్యులకు 12,116 రూపాయలను యాదాల వెంకట సాయి కిరణ్ విరాళంగా అందజేశారు. 16వ వార్డు మెంబర్ కోలగుంట్ల నాయబ్ రసూల్, పోలేపల్లి సిద్దయ్య, తిరుపతయ్య, సిద్ధవటం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి ఆదిమూలపు సురేష్

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. యర్రగొండపాలెం మండలంలోని కాశికుంట తండాలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతు భరోసా, విలేజ్ క్లినిక్ నూతన భవనాలు మంత్రి సురేష్ ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా అందించిన పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యలను అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాలు అమలు చేయాలనుకోవడం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గొప్పతనమన్నారు. జగనన్న పథకాలవల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. పార్టీలు, కుల, మతాలకతీతంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన వారందరికీ అందిస్తున్నామన్నారు. వలంటరీ వ్యవస్థద్వారా ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు ఇంటికే చేరుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రాభివృద్ధి చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు అవాకులు, చవాకులు వెలుతున్నారని, ప్రభుత్వాన్ని విమర్శిం చడమే పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలను ఏర్పాటుచేసి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన ఆరోపించారు. టీడీపీ ఎన్ని కుట్రలు పన్నినా రాబోయే ఎన్నికలలో వైసీపీ విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచి అరుణా భాయి, డీఎల్డీవో బీవీఎస్ సాయికుమార్, తహశీల్దార్ రవీంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామారావు నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సమస్యలపై దృష్టి సారించి పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. కనిగిరి నియోజకవర్గం సిపిఐ కార్యవర్గ సమావేశం స్థానిక గుజ్జులు ఎలమందారెడ్డి భవనంలో మంగళవారం వజ్రాల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి చేయాలన్నారు. ప్రజా సంఘాలను కార్మిక సంఘాలను విద్యార్థి యువజన సంఘాలను ఏర్పాటు చేసి తద్వారా పార్టీ కార్యక్రమాల్లోకి యువతను ఆకర్షింప చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవులంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. కార్యక్రమంలో పోతల ప్రభాకర్, షేక్ గులాం, జిపి రామారావు, గుజ్జురాబాద్‌రెడ్డి, పాలపర్తి మస్తాన్రావు, సయ్యద్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

మల్లెలమ్మ తల్లికి పూజలు

విశాలాంధ్ర-అర్ధవీడు : ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కార్తీకమాసంను పురస్కరించుకొని మండలంలోని పాపినేని పల్లె గ్రామ పంచాయతీలో వెలసిన మల్లెలమ్మ తల్లికి మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ గుండా శ్రీలక్ష్మి హాజరు అయ్యారు. సాంప్రదాయ ప్రకారంగా మేదరి (మహేంద్ర)సంఘం ఆధ్వర్యంలో గ్రామ వీధుల గుండా మేళా తాళాలతో ఊరేగింపు చేసుకుంటూ మల్లెలమ్మ తల్లి గుడి వద్దకు భక్తులు చేరుకున్నారు. అనంతరం భక్తులు పూజా కార్యక్రమం నిర్వహిస్తూ కాయా కర్పూరం సమర్పించారు.

ఇళ్ల నిర్మాణ పనుల్లో ప్రతివారం పురోగతి కనిపించాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జగనన్న కాలనీ లేఔట్లలోని ఇళ్ల నిర్మాణ పనులలో ప్రతి వారం గణనీయమైన పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టరు ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ పనులపై మంగళవారం సంబంధిత అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ వచ్చే నెల 21వ తేదీనాటికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతి వారం కేటాయించిన లక్ష్యాన్ని కచ్చితంగా చేరు కోవాలని పునరుద్ఘాటించారు. మండలాల వారీగా పురోగతిని కలెక్టరు సమీక్షించారు. నిర్మాణ పనులు తుది దశకు చేరిన చోట లబ్దిదారులు వాటిని త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. డి.ఆర్.డి.ఏ, హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని ఆయన చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న లాజిస్టిక్, ఆర్థిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మేస్త్రీలు, నిర్మాణ సామగ్రి సరఫరా దారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఇళ్ల నిర్మాణం వేగం పుంజుకునేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పి.డి. పేరయ్య. ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.ఈ.లు, డి.ఆర్.డి.ఏలోని సిబ్బంది, ఇంజ నీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మార్చుకోపోతే చర్యలు తప్పవు

జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. సభ్యులు వివిధ శాఖల అధికారుల పనితీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్స్ సక్రమంగా పని చేయడం లేదని, విద్య వ్యవస్థలో మధ్యాహ్నం భోజనంలో పలు సమస్యలు తలెత్తుతున్నాయని వెంకాయమ్మ దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందిస్తూ అధికారులు పని తీరు మార్చుకోకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్ద పిట వేసారని అన్నారు. అదేవిధంగా నాడు నేడు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికి పెద్దపీట వేశారని చెప్పారు. రెండో విడత నాడు నేడు కార్యక్రమంలో పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు ఆధునికరించారని అన్నారు. ఆంగ్ల విద్య ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనిని పేర్కొన్నారు. దర్శి మండలంలో కొన్ని పాటశాలల్లో మధ్యాహ్న బోజన పథకం పని తీరు సరిగా లేదని అన్నారు. చందలురు పాటశాలలో సోషల్, మ్యాథమేటిక్స్ ఉపాధ్యాయులు లేకపోవడం విద్యార్థులకు భవిషత్తుపై ప్రభావం పడుతుందని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు శాఖ అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలు నివారణకు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలి అని అన్నారు. అనంతరం ఎం.పి.పి గొల్లపటి సుధారాణి, సర్పంచుల సంఘం అధ్యకషులు కేసరి రాంభూపాల్‌రెడ్డిలు చైర్మన్‌ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులతో పాటు ఎంపీటీసీ సభ్యులు,గోల్లపటి అచ్చయ్ పాల్గొన్నారు.

రైల్వే జీఎంకు స్వాగతం పలికిన ఎంపీ, ఎంపీపీ దంపతులు

జీఎంకు బొకే అందిస్తున్న ఎంపీ, ఎంపీపీ దంపతులు..

విశాలాంధ్ర - దొనకొండ: వార్షిక తనిఖీలో భాగంగా నంద్యాల నుంచి గుంటూరు వరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ దొనకొండ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసేందుకు మంగళవారం సాయంత్రం వచ్చారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి జీఎంకు స్వాగతం పలికి దొనకొండ సమస్యలు తెలిపేందుకు కొంత సమయం కేటాయించమని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి రైల్వే కళ్యాణ మండపంలో 10 నిమిషాలు సమస్యలు విన్నారు. కరోనాకు ముందు రాత్రిపూట అనేక రైళ్ళు దొనకొండలో నిలిచేవని, కరోనా తర్వాత కొన్ని ఎక్స్‌ప్రెస్‌లు దొనకొండలో ఆగకుండా వెళ్తున్నాయని, దీంతో బెంగళూరు, వైజాగ్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుంటూరు-గుంతకల్ మధ్య డబల్ లైన్ నిర్మాణంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కొంతవరకు తగ్గించారని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. త్వరలో దొనకొండ రైల్వే సమస్యలు తీరుస్తారని ఆశిస్తున్నామని ఆయన కోరారు. దానికి రైల్వే జీఎం సానుకూలంగా స్పందించి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దర్శి శాసనసభ్యులు సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కందుల నారపురెడ్డి, ఉపాధ్యక్షులు వద్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, విశ్వభారతీ విద్యాసంస్థ కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డి, దగ్గుల తిరుపతిరెడ్డి, తమ్మినేని సుబ్బారెడ్డి, షేక్. మూసామియా, పులిమి రమణయాదవ్, ప్రభు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు, బీజేపీ మండల కన్వీనర్ చీర్ల వెంకటేశ్వర్లు, నందు వెంకటేశ్వర్లు, శతపత్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సృష్టి ఆర్ట్ అకాడమీకి భారత ప్రామాణిక సంస్థ ఐఎస్ఓ గుర్తింపు

విశాలాంధ్ర-ఒంగోలు : సృష్టి ఆర్ట్ అకాడమీకు డెల్టా గ్లోబల్ సర్టిఫికేషన్ సొల్యూషన్స్ చే భారత ప్రామాణిక సంస్థ ఐఎస్ఓ9001 :2015 క్వాలిటీ మేనేజ్ మెంట్ సిస్టం సర్టిఫికెట్‌ను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి చేతులమీదుగా సృష్టి ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు తిమ్మిరి రవీంద్ర అందుకున్నారు. ఈ సందర్భముగా మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పిల్లలకు, పెద్దలకు, యువతీ యువకులకు, మహిళలకు పెయింటింగ్‌లో నాణ్యమైన శిక్షణను ఇస్తూ అదే విధంగా పెయింటింగ్‌లో జాతీయ అంతర్జాతీయ స్థాయి అవార్డులు, 8 సార్లు పెయింటింగ్‌లో శిక్షణను ఇచ్చి ప్రపంచ స్థాయి గిన్నిస్ వరల్డ్ రికార్డులు, లిమ్కా బుక్ అఫ్ రికార్డ్స్, మిరకిల్స్ వరల్డ్ రికార్డ్స్ సాధించినందుకు గాను ఈ సర్టిఫికెట్‌ను అందుకోవడం చాల ప్రశంసనీయం అని అభినందించి భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యదర్శి తిమ్మిరి భానుచందర్, దాసరి రత్నం, డి .బాలకోటేశ్వరరావు, కిలారు కృష్ణ ప్రసాద్, తునుగుంట నాగమణి, చిత్రకారులు, పలు కళాసంస్థలు అబినందనలు తెలిపారు.

రైళ్ల సమస్యలపై ఫిర్యాదుల వెల్లువ

సానుకూలంగా స్పందించిన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

విశాలాంధ్ర-తర్లుపాడు : ఇటీవల కేంద్ర ప్రభుత్వం నంద్యాల నుండి వినుకొండ వరకు రైల్వే స్టేషన్లలో నిర్వహించిన మౌలిక వసతులను, డబ్లింగ్ పనులను పరిశీలించేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మరియు వారి సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం తర్లుపాడురైల్వే స్టేషన్‌కు వచ్చారు. ఈయన రాకను గమనించిన తర్లుపాడు మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డిలు, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మండల జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రయాణికులు అందరూ కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వీరందరూ ఆయనతో ఒక్కొక్కరు విడివిడిగా మాట్లాడుతూ తర్లుపాడు మండలం నుండి సుమారు 30 గ్రామాల ప్రజలు నిత్యం రాత్రింబవళ్లు ప్రయాణాలు చేస్తుంటారని తెలిపారు. అంతేకాక ఇక్కడ ప్రయాణికులకు మంచినీటి వసతి, రిజర్వేషన్ కౌంటర్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి లాంటి సమస్యల తో పాటు ముఖ్యంగా గుంటూరు నుండి కాచిగూడ, డోన్, గుంటూరు నుండి తిరుపతి, విజయవాడ నుండి సికింద్రాబాద్ వెళ్లేఅమరావతి, బెంగళూరులకు వెళ్లేఎక్స్ప్రెస్ రైళ్లన్నీ ఈ స్టేషన్లో ఆగాలని, ఆ రైళ్లు ఇక్కడ ఆగకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయనకు వివరించడం జరిగినది. అనంతరంవారి సమస్యలతో కూడిన అర్జీలను అందజేశారు. దీంతో వారి సమస్యలను తెలుసుకుని సానుకూలంగా స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ మామూలుగా ఇక్కడ ప్రస్తుతం ఆగే రైళ్లతో సంబంధం లేకుండా కొత్తగా గుంటూరు నుండి కాచిగూడ, గుంటూరు నుండి తిరుపతి వెళ్లే ఎక్స్ప్రెస్ రైళ్లకుమాత్రమే రాకపోక సమయంలో ఇక్కడ ఆగేందుకు అనుమతినిచ్చేందుకు అంగీకరించినట్లుతెలిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డిలు, టిడిపి మండల కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, కుందూరు చిన్న కాశిరెడ్డి, జి సుబ్బయ్య, కే శ్రీనివాసులు, రైతు సంఘం మండల కార్యదర్శి వై పాపిరెడ్డి, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు జవ్వాజి జనార్దన్‌రావు, జవ్వాజి వెంకటేశ్వర్లు, గునుపూడి వెంకటేశ్వర్లు, మండల యూనియన్ జర్నలిస్టు నాయకులు, మండల పరిధిలోని వివిధ పార్టీ ల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఈఓ



విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మార్కాపురం డివిజన్ డిప్యూటీ డిఈఓ చంద్రమౌళీశ్వరరావు ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను పర్యవేక్షించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తరగతి గదిలోకి ప్రవేశించి అక్కడ విద్యార్థులను సబ్జెక్టు పరంగా ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్‌ను, లేబరేటరీ రూమును కూడా పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించిన నంతరం విద్యార్థులతో పాటు డిప్యూటీ డిఇఓ, ఉపాధ్యాయులు భోజనాలు చేశారు. డిప్యూటీ డిఇఓ పరిశీలనానంతరం అన్నింట సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రధానోపాధ్యాయురాలికి, ఉపాధ్యాయులకు తగినసూచనలు సలహాలు ఇచ్చారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి పాల్గొన్నారు.

ఇసుక కొరతతో ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలం

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విమర్శ

వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : ఇసుక కొరత సృష్టించి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వైసీపీ నేతల అక్రమ ఇసుక దందాపై తీవ్రంగా ధ్వజమెత్తారు.పట్టణానికి చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి కొర్రపాటి వెంకటేశ్వర్లు కాలికి ఆపరేషన్ చేయించుకోవడంతో అతనిని పరామర్శిం చేందుకు మంగళవారం అద్దంకి వచ్చిన ఎమ్మెల్యే రవికుమార్‌తో స్దానిక ప్రజలు ఇసుక ధర భారంగా మారిందని నిర్మాణాలు ఆపుకునే పరిస్దితి ఏర్పడిందని ప్రభుత్వ తీరుతో అవస్దలు పడుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ వైసీపీ నేతల అక్రమ ఇసుక దందా వల్ల లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు.జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇసుక రేట్లు తగ్గించి పేదవారిని ఆదుకుంటాం అన్నారు.అధికారంలోకి వచ్చాక ట్రక్కు ఇసుకను రూ 5వేలు నుంచి 10వేలకు పెంచారన్నారు.వైసీపీ తీసుకువచ్చిన నూతన ఇసుక పాలసీ వారి పార్టీ నాయకులకు ఆదాయ వనరుగా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక రీచ్‌లు వైసీపీ నాయకుల చేతుల్లో పెట్టుకొని పరిమితికి మించి ఇసుకను తవ్వి కోట్ల ఆదాయం గడిస్తున్నారన్నారు. ప్రజలపై భారం వేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలనుకుంటున్న వైసీపీ ప్రభుత్వ నూతన ఇసుక విధానాన్ని రద్దుచేసి ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటా

ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలు అందిస్తాం - కరణం వెంకటేష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

విశాలాంధ్ర-చీరాల : నాయి బ్రాహ్మణలకు ఎప్పుడు అండగా ఉంటామని, ప్రతి రంగంలోనూ ముందుకు వచ్చే విధంగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని, హెయిర్ సెలూన్లకు 150 యూనిట్స్ ఉచిత కరెంట్ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. చీరాల బాపనయ్య కళ్యాణ మండపంలో చీరాల పేరాల పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించారు. చీరాల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్, మునిసి పాలిటి చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ హైమ సుబ్బారావు,డాక్టర్ తాడివలస దేవరాజు, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ధరణికోట చిన్న ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమ సుబ్బారావు, డాక్టర్ తాడివలస దేవరాజు తదితరులు మాట్లాడుతూ అన్ని రంగాల్లో నాయి బ్రాహ్మణులు ముందుకు రావాలని,ప్రభుత్వం నాయి బ్రాహ్మణ షాపులకు అందిస్తున్న 150 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని చీరాలలో అమలు చేయాలని, చీరాలలో నాయి బ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో తాడివలస కుమార్, సురేష్, కలవకురి మురళి మోహన్, మార్కాపురం వెంకట రామరావు, చీమకుర్తి కృష్ణ చైతన్య, మాచవరపు వెంకటేశ్వర్లు, కలవకురి సుబ్బారావు, ఆతిన బోసు బాబు,వల్లూరి వెంకటస్వామి, వోలేటి మల్లికార్జున రావు, వల్లూరి శ్రీనివాస్ రావు, మెడిసెట్టి సత్య నారాయణ, కొరవడ సత్య నారాయణ, పట్నాల శివ, కశింకోట శివ, వల్లూరి వెంకట సుబ్బారావు, పెద్దపల్లి నూకరాజు, బొద్దులపటి శ్రీనివాస్, యమర్తి బాల పున్నయ్యా, మల్లవరపు కన్నయ్య, భట్టిప్రోలు శ్రీనివాస్, చీరాల పేరాల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకురాలిగా జ్యోతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని వి.జ్యోతికి రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి ప్రశంస పత్రం అందుకున్నారు. సచివాలయ స్థాయిలో వైయస్సార్ క్లినిక్లలో అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో రోగులకు మరిన్ని సేవలు అందించి నందుకుగాను జిల్లాస్థాయిలో ఐదుగురిని ఎంపిక చేయగా అందులో ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి జ్యోతి ఉండటం అభినందనీయమని డిఎంఅండ్ హెచ్ఓ రాజ్యలక్ష్మి. అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ మాధవి లతలు అభినందించారు. ఆ మేరకు ఒంగోలులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా డాక్టర్ వి జ్యోతి అవార్డును అందుకున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పీవీఆర్ చౌదరి పిలుపు
- మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

జాతీయ మహాసభల పోస్టర్‌ను విడుదల చేస్తున్న పీవీఆర్ చౌదరి తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం ఏడవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పివిఆర్ చౌదరి మాట్లాడుతూ 1996లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రతి నిర్మాణ సముదాయాల నుండి ఒక్క శాతం సెట్స్ వసూలు చేసి దాని ద్వారా వచ్చిన సొమ్ముతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని చెప్పిందన్నారు. అయితే దానిని పాలకులు సక్రమంగా, పట్టిష్టంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పట్ల దారుణ మైన విధానాలు, కొత్త కొత్త పద్ధతులు అవలంబించి తీవ్ర నష్టం కలిగించిందన్నారు. వైసిపి ప్రభుత్వం. అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికుల మీద ఖర్చుపెట్టినట్లు ఇసుకపాటి తెచ్చి, ఇసుక కొరత సృష్టించి పనులు లేకుండా చేసిందన్నారు. దీంతో రాష్ట్రంలో 32 మంది నిర్మాణ కార్మికులు చనిపోవడం కూడా జరిగిందన్నారు. నవరత్నాలు ఇస్తామని సాకుతో సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే 11రకాల సౌకర్యాలు ఎత్తివేసి, దాదాపు రూ. 1200 కోట్లు బోర్డు నుండి డబ్బులు వాడుకొని భావన నిర్మాణ కార్మికుల నోట్లో మట్టి కొట్టారన్నారు. గతంలో చంద్రబాబు చంద్రన్న బీమా కు కొంత వాడుకొని నష్టం కలిగించాడన్నారు. నేడు వైయస్సార్ బీమా పేరుతో జగన్మోహన్ రెడ్డి పూర్తిగా ఎత్తివేసేందుకు పన్నాగం పన్నుతున్నారన్నారు. నిర్మాణాల వద్ద మాత్రం ఒక శాతం సెస్ వసూలు చేసుకుంటూ కార్మికుల సంక్షేమానికి అంటూ అబద్దాలు వల్లిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 32వేల క్లైములు పెండింగ్లో ఉన్నాయన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మల్లికార్జున మాట్లాడుతూ భావన నిర్మాణ రంగ కార్మికులు రాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీ నుండి రాజమండ్రిలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముందుగా జాతీయ మహాసభల పోస్టర్ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎస్ డి సర్దార్, ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూదూరి హరికృష్ణ, కల్లూరి చిన్న అంజనేయులు, అనిశెట్టి లక్ష్మయ్య పాల్గొన్నారు.

నేషనల్ హైవేతో గ్రామంలో ఎవరూ నష్టపోరు

హైవే రోడ్డుకు సంబంధించి గ్రామస్తులతో మాట్లాడుతున్న తహశీల్దార్ బాలకిశోర్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మైదుకూరు-సింగరాయకొండ నేషనల్ హైవే సీఎస్‌పురం మీదుగా 167 బి రోడ్డు వలన కోవిలం పాడు గ్రామంలో ఎవరూ గృహాలు పోతాయని ఆందోళన చెందవద్దని ఒక్క గృహం కూడా నష్టపోరని తహశీల్దార్ బాలకిశోర్ తెలిపారు. మైదుకూరు-సింగరాయకొండ నేషనల్ హైవే రోడ్డు సందర్భంగా కోవిలంపాడు గ్రామంలో నేషనల్ హైవే వారు గృహాల మధ్య బౌండరింగ్ రాళ్లు పాతడంతో గ్రామంలోని కొందరు తమ గృహాలు పోతాయని అనుమానం, ఆందోళనకు గురి కావడంతో కోవిలంపాడు గ్రామ సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జి తహశీల్దార్ బాలకిశోర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన మంగళవారం కోవిలం పాడులోని హైవేరోడ్డు పక్కన బాతిన రాళ్లను పరిశీంచి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. వారిచ్చిన సమాచారంతో తాము మామూలుగానే రోడ్డు కొలతల ప్రకారం రాళ్లు పాతామని, కోవిలంపాడు గ్రామంలో ఒక్క గృహం కూడా తొలగించమని, కోవిలంపాడు ముందు ఉన్న పొలాలకు మాత్రమే నష్టం వాటిల్లుతుందని వారు తహశీల్దార్ దృష్టికి తెచ్చారు. దీంతో తహశీల్దార్ గ్రామస్తులతో మాట్లాడుతూ హైవే రోడ్డుకు సంబంధించి ఒక్క గృహానికి కూడా నష్టం వాటిల్లదని అపోహలకు, అనుమానాలకు, భయాందోళనకు గురికావద్దని తహశీల్దార్ బాలకిశోర్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. కోవిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జి, వీఆర్‌ఓ పోలయ్య, సర్వేయర్ సునీత, గ్రామస్తులు నారాయణరావు, ప్రభాకర్, గ్రామ పోలీసు గౌష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో డీఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వార్షిక తనిఖీలలో భాగంగా సంతనూతలపాడు పోలీస్ స్టేషన్‌ను ఒంగోలు డి.ఎస్.పి యుధ నాగరాజు మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. డీఎస్పీ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది పనితీరు గురించి ఎస్సై శ్రీకాంత్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బంది పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఒంగోలు రూరల్ సిఐ ఆర్ రాంబాబు, స్థానిక ఎస్సై బి శ్రీకాంత్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

పూజా కార్యక్రమాల్లో కృష్ణచైతన్య

విశాలాంధ్ర-జెపంగులూరు : మండల కేంద్రమైన పంగులూరు గ్రామంలో బ్రహ్మంగారి గుడి వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజక వర్గం వైస్సార్సీపీ ఇంచార్జి బాచిన కృష్ణచైతన్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రం పాల్గొన్నారు.

అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు 100ఎంఏ ఎక్స్‌రే సౌకర్యం

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య ఆరోగ్యశాఖ వారు 100ఎంఏ ఎక్స్‌రే సౌకర్యం కల్పించినట్లు వైద్యశాల సూపరిన్‌టెన్‌డెంట్ డా.వాహిలా చౌదరి తెలిపారు. నూతన ఎక్స్‌రే యూనిట్‌ను మంగళవారం డా.వాహలా చౌదరి ప్రారంభించారు. ఆసుపత్రిలో 1996లో 60ఎమ్ఎ ఎక్స్‌రే ఉంది.అది పూరాతనమైనందున దాని స్దానంలో 100ఎమ్ఎ ఎక్స్‌రే యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు డా,వాహిలా చౌదరి తెలిపారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి : ఈనెల 26న ఒంగోలు హర్షిణీ డిగ్రీ కళాశాల నందు ప్రముఖ ఐటి సంస్థ హెచ్‌సిఎల్ టెక్నాలజీ వారు ఏర్పాటు చేయుచున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ప్రకాశం జిల్లా ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్‌ఐఒ సైమన్ విక్టర్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా నిరుద్యోగులకు సూచించారు. 2021-22 సంవత్సరంలో ఇంటర్‌మీడియట్ నందు 60శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారికి ఈజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎంపికైన అభ్యర్దులకు ఉచితంగా ల్యాప్‌టాప్ ఆరు నెలల కాలానికి డేటా సౌకర్యం కల్పిస్తారని ఆర్‌ఐఒ తెలిపారు.

గంగవరంలో లింక్ రోడ్డుకు మరమ్మతు పనులు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన తూర్పు గంగవరం గ్రామపంచాయతీ పరిధిలోని పదవ వార్డులో లింకు రోడ్డు గత కొంతకాలం నుండి గుంతల మయంగా తయారైంది. దీనిపై స్పందించిన తూర్పు గంగవరం గ్రామ సర్పంచ్ చాట్ల నాగమణి ఎర్ర మట్టిని తోలి రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టారు. దీనితో వార్డులో ప్రయాణించే ప్రజల ప్రయాణ బాధలు తీరినట్లు అయింది. మంగళవారం మరమ్మతు పనులను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పదవ వార్డు సభ్యులు చాట్ల లూధియా, గ్రామ వైసిపి నాయకులు జి వెంకటేశ్వర్ రెడ్డి(చందన), గుజ్జుల యోగి రెడ్డి, చాట్ల ఇమ్మానుయేలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో డాక్టర్ బూచేపల్లి

విశాలాంధ్ర-తాళ్లూరు :

దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తూర్పు గంగవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ కార్యకర్త ఎస్.కె మదర్ సాహెబ్, చాంద్‌బిల కుమారుడి వివాహ విందు మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులైన ఎస్.కె మదర్ బాషా, ఎస్.కె సుష్మియాలను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వివాహ వేడుకల్లో యువతకు జోష్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఆదం షరీఫ్(బుజ్జి), మాజీ ఎంపీపీ గొల్లపాటి మోషే, మాజీ కోఆప్షన్ సభ్యులు, బొద్ది కూరపాడు గ్రామ ఉపసర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, తూర్పు గంగవరం వైసీపీ నాయకులు తిరుపతి రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

24న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఎంపీడీవో కె యుగకీర్తి తెలిపారు. స్థానిక ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే ఈ సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరవుతారని, ఈ సర్వసభ్య సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, తమ శాఖలకు సంబంధించిన అన్ని వివరాలతో ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె తెలిపారు.

ఎంపీ మాగుంటను కలిసిన తాళ్లూరు నేతలు

మాగుంటను కలిసి మాట్లాడుతున్న జడ్పీటీసీ

విశాలాంధ్ర - తాళ్లూరు: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం తాళ్లూరు జెడ్పిటిసి మారం వెంకట్ రెడ్డి తదితర వైసిపి నేతలు కలిసి మాట్లాడారు. పలు ప్రభుత్వ కార్యక్రమాల లో భాగంగా దొనకొండ లో పర్యటించిన పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారు ఆయనకు అభినందనలు తెలిపారు. తాళ్లూరు మండల పార్టీ సమస్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోమల్కాపురం సర్పంచ్ యస్ కె కాలేశా వలి, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మల్లారమ్మ జాతర

విశాలాంధ్ర-పామూరు : మేదర (మహేంద్ర) కులస్తుల ఆరాధ్య దైవం మల్లాలమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. కరెంట్ ఆఫీస్ కాలనీకి సమీపంలో మల్లాలమ్మ గుడిని నూతనంగా నిర్మించిన మల్లాలమ్మ గుడి పూర్తి అయిన సందర్భంగా జాతర నిర్వహించారు. ముందుగా మల్లాలమ్మకు నైవేద్యం సమర్పించి తమ మొక్కలను మేదర కులస్తులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ మహోత్సవానికి హాజరై తన వంతు సహాయాన్ని అందించిన టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరిని గుడి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మన్నం రమణయ్య, పందిటి హరీష్, డోలా శేషాద్రి, టీవీ కే సుబ్బారావు, షేక్ ఖాజా రహమతుల్లా, దేవరపు మాల్యాద్రి, గోళ్ళ వీరబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, కౌలూరి ఖాజా రంతుల్లా, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, ఆర్‌ఆర్‌రఫీ, కోన చెన్నయ్య, సిద్ధవటం తిరుపతయ్య, బత్తుల సత్యనారాయణ, పసుపులేటి నారాయణ, పోలేపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత అందరి బాధ్యత

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత మన అందరిపైన వుందని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో డి.ఆర్.ఓ. బి చిన ఓబులేసు అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బాలలు స్వేచ్ఛగా ఎదిగి, విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు. ఈ క్రమములో కలెక్టరు ఏ.ఎస్. దినేష్ కుమార్ "బాలికా వికాసం" పేరుతో తీసుకున్న ప్రత్యేక చర్యల వలన బాల్య వివాహాలు నివారించి పదో తరగతి పాసైన ప్రతి బాలిక ఆ పై తరగతులలో చేరేలా జిల్లా అధికార యంత్రాంగము ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన ప్రశంసించారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చేసిన చట్టాలను సమర్థంగా అమలు చేయడంలో న్యాయాధికారులు కూడా చురుకుగా తమ వంతు పాత్ర పోషించాలని ఎం.పి. కోరారు. రాష్ట్ర బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు నీలిను, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు బత్తుల పద్మావతి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ గుడ్ టచ్ సమాజంలో ఎదురవుతున్న సందరాలేను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. సోషల్ మీడియా బ్యాడ్ టచ్, బారిన పడి మోసపోకుండా ఎలా వ్యవహరించాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు వారు వివరించారు. బాల్య వివాహాల నివారణ దిశగా అవగాహన కల్పించడంలో చురుకైన పాత్ర పోషించిన గార్ల పేట సర్పంచి వెంకటరావును ఈ సందర్భంగా ఎం.పి., ఇతర అధికారులు సన్మానించారు. ఈ వారం రోజులపాటు వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరిస్తూ చిన్నారులు ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ధనలక్ష్మి, సి.డి.పి.ఓ.లు, బాలసదన్ నిర్వాహకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం కప్ సెలక్షన్‌కి పీఎన్‌సీఏ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : కొండపి నియోజకవర్గ స్థాయిలో నవంబర్ 19,20 తేదీలలో జరిగిన వాలీబాల్ మరియు కబడ్డీ జట్లుకు జరిగిన సెక్షన్‌లలో పీఎన్‌సీఏ జూనియర్ మరియు డిగ్రీ విద్యార్థులు ఎక్కువ మంది ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి వాలీబాల్ జట్టుకు ఐదు మంది, అలాగే కబడ్డీ జట్టుకు నలుగురు ఎంపికయ్యారని, వీరిలో ఇద్దరు బాలికలు చెరొక జట్టుకు ఎంపికకైనట్లు తెలపారు. క్రీడాకారులను మరియు వారి కోచ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శివను అభినిందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి నాగేశ్వరరావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

సామూహిక రుద్ర పూజ

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు ఇస్లాంపేటలోని శ్రీ సాయి హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు లోక కళ్యాణార్థం రుద్ర పూజ నిర్వహించినట్టు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు. సామూహిక రుద్ర పూజ నిర్వహించటానికి బెంగళూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమం నుండి సాధ్విప్రసీదా, వేద పండితులు అర్జున్ శర్మ, సూర్యనారాయణ శర్మ పాల్గొని నిర్వహించారు. సాధ్వి ప్రసీద మాట్లాడుతూ శివ నామ స్మరణ చేయడంతోటి మన లోపల ఉండేటటువంటి దురాలోచనలు వ్యతిరేక గుణాలు దూరమై సాత్వికమైనటువంటి వాతావరణానికి వస్తారని తెలిపారు. నిరంతరం ధ్యానం నామస్మరణ స్మరిస్తే ఉన్నతస్థాయి స్థితికి మనిషి చేరుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు శ్రీ సాయి హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మధులత, సాయి గౌతమ్, ముత్తుముల ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

మండలంలో చిరుజల్లు

విశాలాంధ్ర-జెపంగులూరు : మండల పరిధిలో మంగళవారం చిరు జల్లులు పడ్డాయి. ఈ జల్లులకు రైతుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ వర్షం వలన వరి, పత్తి, మిరప, బెండ, పొగాకు, పంటలకు మేలు చేస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నారు వేసే రైతులకు, నాట్లు వేసే రైతులకు ఉపయోగంగా ఉంటుందని రైతులు తెలిపారు. సాగు పనులలో రైతులు ముమ్మర ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ చిరుజల్లుల వలన వాతావరణం చల్లగా మారింది.

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మనప్రభుత్వం

విశాలాంధ్ర-అద్దంకి : ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందకే గడప గడపకు మన ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డు 2వ సచివాలయ పరిధిలో గడప గడపకు కార్యక్రమంలో కృష్ణచైతన్య పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కమీషనర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌ల ద్వారా గృహ నిర్మాణాలు

విశాలాంధ్ర-అద్దంకి : జగనన్న లేఅవుట్‌లలో స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్థోమతలేని వారికి కాంట్రాక్టర్‌లను ఏర్పాటు చేసి ఇళ్ళు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం నాగుల పాడు లేఅవుట్ నందు కాంట్రాక్టర్‌ల ద్వారా ఇళ్ళు నిర్మాణానికి కృష్ణచైతన్య భూమిపూజ నిర్వహించారు. కార్య క్రమంలో చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, కమీషనర్ టి,రవికుమార్, ఏఈ రోహిణి, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-అద్దంకి : నియోజకవర్గంలో ఐదు మండలాలకు సంబందించి 34మందికి మంజూరు అయిన 12,59,000లక్షల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం పట్టణంలోని రహదారుల అతిధిగృహంలో నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య లబ్దిదారులకు పంపిణీ చేశారు.

విశ్వేశ్వర స్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన పూజ

పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో కార్తీక మాసం ముగింపు కార్యక్రమంలో భాగంగా వందలాది మంది భక్తులు పాల్గొనగా వివిధ రకాల భక్తి పారవశ్య కార్యక్రమాలు జరిగాయి. శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో వందలాది మంది భక్తులు పాల్గొని మంగళవారం నాడు ఉదయం మొదలు సాయంత్రం 8 గంటల వరకు లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమము మరియు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల విందుగా జరిగాయి. దీనికి ముందుగా రాత్రి సహస్ర లింగార్చన జరిగింది. మొదటగా మార్కండేయుని పూజా కార్యక్రమంతో మొదలు 25 మంది పురోహితుల మంత్రోచ్చారణల మధ్య ఆహార అభిషేక కార్యక్రమం, పండ్ల అభిషేకం, అన్నమా అభిషేకము జరిగాయి. అనంతరం చీరాల నుండి ప్రత్యేకంగా తెప్పించిన లక్ష బిల్వదళాలతో లక్ష బిల్వార్చన జరిగినది. గ్రామంలోని దూళిపాళ్ల సుబ్బారావు, అనసూయ మరియు రమేష్ బాబు, సుజాత, గడగట్టు వెంకటసుబ్బారావు, రవితేజ దంపతులు వితరణతో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామం, చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ పూజ మరియు అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 25 మంది వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఈ బిల్వార్చన కార్యక్రమం మరియు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. అనంతరం కార్తీక దీపాలను వెలిగించారు. వేద పండితులు, పురోహితులు నాదెండ్ల విశ్వేశ్వర గురుకుల్, పండిట్ దీవి సంపత్ కుమార్ పురోహితులు, వేద చార్య నాదెండ్ల రామేశ్వర గురుకుల్ మరియు వేదాంతం ప్రసాద్ పురోహితులు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరగ్గా వందలాది మంది భక్తులు తమ భక్తిశ్రద్ధలతో స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు తిలకించారు.

తాతపూడి రత్నం కుటుంబానికి అండగా ఉంటా : దారపనేని

తాతపూడి రత్నం కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న దారపనేని చంద్రశేఖర్

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన తాతపూడి రత్నం ఇటీవల మృతి చెందారు. అత్యంత సన్నిహితుడైన రత్నం మృతితో కుటుంబం ఎటువంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందజేస్తానని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రకటించారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో తాతపూడి రత్నం కుమారుడు తాతపూడి జాన్‌కు 30వేలు రూపాయలు నగదును కర్మకాండల నిమిత్తం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి ఎటువంటి ఆపద వచ్చిన ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మా తండ్రి కీర్తిశేషులు దారపనేని పోతయ్య 40 సంవత్సరములు, మా తల్లి గారైన దారపనేని భూమమ్మ ఏడు సంవత్సరాలు, చిన్న వయసులో నన్ను సర్పంచ్‌గా గెలిపించడంలో తాతపూడి రత్నం ప్రధాన భూమిక పోషించారని వారి కుటుంబానికి రుణపడ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని తెలిపారు. ఈ సందర్భంగా తాతపూడి జాన్ మాట్లాడుతూ మా తండ్రిగారైన తాతపూడి రత్నం సుదీర్ఘకాలంగా రాజకీయాలలో మీ కుటుంబానికి ఎలా వెన్నంటి ఉన్నారో అదేవిధంగా మా కుటుంబ సభ్యులు మా బంధుమిత్రులు అందరూ మా తండ్రి బాటలో నడుస్తామని మీ కుటుంబానికి వెన్నంటి ఉంటామని తెలిపారు. సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దేవరకొండ చెన్నకేశవులు, దారపునేని నరసింహనాయుడు, తాళ్లూరి పాము లయ్య, తాళ్లూరి రాజ, జాజం హరికృష, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరబోయిన గంగరాజు యాదవ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిరోధించాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గ్రామాల్లో బాల్య వివాహాలను నిరోధించేందుకు బాల్య వివాహాల నిరోధక కమిటీ సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిరోధక కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన లేక బాల్య వివాహాలు చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి తక్షణమే బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు బాల్యవివాహాల నియంత్రణపై శిక్షణా తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డి కుమారి, వేటపాలెం సెక్టర్ అంగన్వాడి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : వరల్డ్ హ్యూమన్ రైట్స్ నూతన కార్యాలయంను స్థానిక ఇరువురు రోడ్డులో మంగళవారం డబ్ల్యూహెచ్ఆర్సీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ రసూల్ మరియు సలహాదారులు సయ్యద్ నజీర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రసూల్ మాట్లాడుతూ భవిష్యత్తు కార్యాచరణలు మరియు టీం సభ్యుల పనితీరుపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో పేదవారికి ఎటువంటి సమస్యలు వచ్చినా మేము అండగా నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ సెల్ ప్రెసిడెంట్ రుసుం రషీద్‌బాష, చీఫ్ జనరల్ సెక్రటరీ గాయకవాడ లక్ష్మణ్, ఎస్సీ ఎస్టీ సెల్ డిస్టిక్ ప్రెసిడెంట్ మేక శ్రీధర్, ఆదినారాయణ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మీడియా సెల్, నాగి సాయికుమార్ మీడియా సెల్ ప్రెసిడెంట్ హాజరయ్యారు.

ఐసీడీఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడండి

విశాలాంధ్ర-చీరాల : ఐసిడిఎస్‌ను ప్రైవేటీ కరించటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్ని స్తున్నాయని, కేంద్రం నూతన విద్యా విధానం తీసుకొచ్చి అంగన్వాడీ కేంద్రాలను ఎలిమెంటరీ స్కూల్లో కలుపుతున్నారని, ఈ విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి పి.రేఖ ఎలిజిబెత్ అన్నారు. మంగళవారం వేటపాలెం ప్రాజెక్టు మహాసభ చీరాల ఎన్జీవో హెూంలో నిర్వహించారు. ఈ మహాసభకు కమిటీ అధ్యక్షురాలు పి.ప్రమీల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం వసంతరావులు మాట్లాడుతూ కనీస వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం పోరాడాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టు నూతన కమిటీ ఏర్పడింది అధ్యక్ష కార్యదర్శులుగా పి ప్రమీల ఏ బ్యూలా కోశాధికారిగా పి హైమావతి మరో పదిహేను మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల, శిరీష, పద్మ, గంట అనూష, లక్ష్మి, భూలక్ష్మి, ప్రసన్న సాగరిక, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన తహశీల్దార్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తహశీల్దార్ కె.శాంతి మంగళవారం సందర్శించారు. ఎగ్జిబిషన్‌ను తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసిన హోల్ గ్రామ్ బాక్స్, గ్రాస్ కట్టర్, వాషింగ్ మిషన్, పొటాటో అస్మా మీటర్, బ్లడ్ గ్రూపింగ్, మ్యాజిక్ బాక్స్, గణిత నమూనాలు అందరినీ ఆకట్టుకొన్నాయి. ముందుగా ప్రధానోపాధ్యాయులు కర్నాటి తిరుపతి రెడ్డి ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

26 నుంచి జాతీయ మహాసభలు

పోస్టర్ ఆవిష్కరించిన ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల : రాజమండ్రిలో ఈ నెల 26 నుంచి 28 వరకు భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహసభలు జరగున్నాయని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా తెలిపారు. బాపట్లలో శనివారం గోడప్ర తులను ఆవిష్కరించి ప్రధాన వీధుల్లో గోడలపై అంటించారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కార్మికులను చిన్నచూపు చూస్తు కొత్త విధానాలతో ఇబ్బందులను గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న 11 రకాల సౌకర్యాలను ఎత్తివేసి దాదాపు రూ.120 కోట్లను దోచుకుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చంద్రన్న భీమాకు వాడుకుని మోసం చేస్తే జగన్ అదే దారిలో కార్మికుల సొమ్మును అప్పనంగా ఆరగిస్తూ నోట్లో మట్టికొడుతున్నారని విమర్శించారు. భవన నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెంచి ఇసుక కొరతతో కార్మిలకు ఉపాధి లేకుండా రోడ్డున పడేలా చేశారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంభిస్తున్న తీరును ఎండగట్టేందుకు జాతీయ మహాసభలు వేదిక కానుందని తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు సన్నమూరి శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జేబీ శ్రీధర్, నాగభూషణచారి, డి.శ్రీనివాసరావు, పిట్టు కాసులరెడ్డి తదితరులున్నారు.

రాష్ట్ర అభివృద్ధే జగన్ లక్ష్యం: పిన్నెల్లి

విశాలాంధ్ర-వెల్దూర్తి: రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పనిచేస్తున్నారని మాచర్ల శాసన సభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరిగిరిపాడు గ్రామం లో జరిగిన గడపగడప కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, భవిష్యత్తులో ప్రజలకు చేరువ అయ్యేందుకు ముఖ్యమంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజులలో ప్రజలందరూ వైసీపీకి అండదండ లుగా ఉండాలని కోరారు. ఆయన వెంట నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడురూరల్: అనారోగ్యం తో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న పేదల పాలిట ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పాటిబండ్ల గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామచంద్రారావు

విశాలాంధ్ర-మాచర్ల: ఏపీ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలెబోయిన రామచంద్రారావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షులు ఓర్సు బాల వీరస్వామి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పర్యటించి బీసీల బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మహిళా డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు

విశాలాంధ్ర-శావల్యా పురం: తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన అమూల్ పాల సేకరణ కేంద్రాలను పటిష్టం చేసేందుకు 1964 కో-ఆపరే టివ్ చట్టం ప్రకారం ప్రభుత్వం మహిళా డెయిరీ సహకార సంఘాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు అసిస్టెంట్ రిజిస్టర్ సురేంద్రబాబు అన్నారు. కనమర్లపూడి, శావల్యా పురం మహిళా డెయిరీ సహకార సంఘాల ఏర్పాట్లను మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో సీతారామయ్య మాట్లాడుతూ మొదటి విడతగా మండలంలోని మతుకుమల్లి, శానంపూడి, పిచికలపాలెం, కనమర్లపూడి, శావల్యాపురం, వేల్పూరు, గంటవారిపాలెం గ్రామాల లోని అమూల్ పాల సేకరణ కేంద్రాలను మహిళా డెయిరీ సహకార సంఘాలుగా మార్పులు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులు పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధర

రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులు పండించిన ప్రతి పంటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర దక్కేలా చూస్తున్నదని ఏ రైతు కూడా తక్కువ ధరకు పంటలను అమ్ముకోవాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని శివరామపురం గ్రామంలో మంగళవారం ఆయన క్షేత్ర పర్యటనలో భాగంగా వరి పంట పొలాలను పరిశీలించి రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతుల నుండి పండించిన ప్రతి పంట ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తాళ్లూరు మండలంలో డిసెంబర్ నెల నుండి వరి కోత దశకు చేరుకుంటుందని ఇక్కడి నుండి ఫిబ్రవరి వరకు వరి కోతలు ముమ్మరంగా ఉంటాయని ఆయన తెలిపారు. తాళ్లూరు మండలంలో 34 0 1 ఎకరాలలో బిపిటి 52 0 4 రకం, 321 ఎకరాల విస్తీర్ణంలో ఎన్నార్ 33 892 రకం, 264 ఎకరాల విస్తీర్ణంలో సిఆర్1009 రకం, 70 ఎకరాల విస్తీర్ణంలో ఎం టి యు 12 62 రకం, 35 ఎకరాల్లో ఎన్ డి ఎల్ ఆర్ రకం, వరి పంట పండిస్తున్నారని ఆయన తెలిపారు. గ్రేడ్ ఏ1 రకం 2,060 రూపాయలతో, కామన్ రకం 2,040 రూపాయలతో ప్రభుత్వం కనీసం మద్దతు ధర ప్రకటించిందని ఆయన తెలిపారు. ఎకరా విస్తీర్ణంలో ఈ వరి పంట 20 నుండి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆయన తెలిపారు. పంట కొనుగోలు విషయంలో ప్రతి గ్రామంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు అవగాహన కలిగిస్తూ వారిలోని అపోహలను తొలగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజశేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవ ఉత్సవాలు చేయాలి

కేంద్ర ఆదేశాలు అమలు చేయించాలి
కలెక్టర్‌కు దళిత నేత నీలం విజ్ఞప్తి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నీలం

విశాలాంధ్ర-ఒంగోలు : నవంబరు 26వ తేదీన అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవ ఉత్సవాలు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దళితనేత నేలం నాగేంద్రం విజ్ఞప్తి చేశారు. బ్రిటిష్ పాలన నుండి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ భారత దేశ పరిపాలన విధానం హక్కులు, చట్టాలు, రక్షణ మొదలైన అంశాల గురించి చట్టబద్ధమైన పాలనకు రాజ్యాంగం లేదన్నారు. భారతదేశానిలో విభిన్న మతాలు, కులాలు, ప్రాంతాలు సంస్థానాలు స్థానిక రాజుల పాలన ఒక ప్రాంతం చట్టాలు మరో ప్రాంత చట్టాలు వి భిన్నంగా ఉండటంతో దేశంలో సమానత్వ భావన విభిన్నంగా ఉందన్నారు. అందుకనే భారతదేశం మొత్తం పరిపాలనకు అవసరమైన రాజ్యాంగాన్ని రూపొందించడానికి ఆనాటి గాంధీ, నెహ్రూ, పటేల్ తీవ్రంగా ప్రయత్నించారన్నారు. విదేశీ రాజ్యాంగ నిపునులను సంప్రదించారు చివరకు ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన భారతదేశ పుట్టుక కులాలు మతాలు విభిన్న సంస్కృతులపై అవగాహన కలిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజ్యాంగ కమిటీ చైర్మన్గా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిదన్నారు. 2 సంవత్సరముల 11 నెలల 18 రోజుల్లో అంబేద్కర్ మిగతా సభ్యులు సహకరించకున్నా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మహిళా సాధికారత కార్మికుల హక్కులు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు రిజర్వ్ బ్యాంక్ స్థాపన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ముఖ్యమంత్రి గవర్నర్ల అధికారాలు నుండి నీటి జలాల పంపిణీ భూ కమతాలు తదితర అనేక అంశాలను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. అందువల్లనే ఈరోజుకి భారతదేశంలో ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగుతుందన్నారు కానీ తిరుగుబాటు లేకుండా భారతదేశం ప్రపంచ దేశాలలో ఇతర దేశాలకు ఆదర్శమవుటానికి అంబేద్కర్ రాజ్యాంగమే కారణమన్నారు భారతదేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అస్పృశ్యుడైన కారణంతో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీ వరకు అంబేద్కర్ పట్ల అంటరానితనం పాటించాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం పట్ల సన్నాయి నొక్కులు నొక్కే వీర విప్లవ పార్టీలు తమ సమస్యలు వచ్చినప్పుడు అంబేద్కర్ రాజ్యాంగం దిక్కుగా నిలిచిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాజ్యాంగాన్ని మార్చాలని కొన్ని మనువాద పార్టీలు నేటికీ కుటిల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆనాటి ప్రధాని నెహ్రూ, గాంధీ పటేల్ తదితరులకు అందజేయగా వారు ఆమోదించారన్నారు. సరిగా రెండు నెలల తర్వాత 1950 జనవరి 26వ తేదీన అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినాన్ని రిపబ్లిక్ డే తెలుగులో గణతంత్ర దినోత్సవం అని అంబేద్కర్ పేరు స్మరించకుండా అంబేద్కర్ ఫోటో లేకుండా భారతదేశం మనువాద పార్టీలన్నీ ఉత్సవాలు జరుపు కుంటున్నా రన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2016 తేదీన అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం దేశమంతట అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. చివరి వరకు తమకు అందలేదని, తెలియదని జిల్లా కలెక్టర్లు కొందరు అలసత్వం వహిస్తున్నారు అన్నారు. కావున ఈనెల 26వ తేదీన అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరిపించాలని జిల్లా కలెక్టర్‌ను దళిత నేత నీలం నాగేంద్ర విజ్ఞప్తి చేశారు.

రేపటి నుంచి టీఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టళ్లలో పోరుబాట

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 24వ తేదీ నుండి టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షస్రమ హాస్టళ్లలో పోరుబాట నిర్వహిస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తిప్పరమల్లి రవితేజ పేర్కొన్నారు. తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు తిప్పరమల్లి రవితేజ, ఉపాధ్యక్షులు మంచు లలిత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు "సంక్షేమ హాస్టల్ పోరు బాట" పోస్టర్ల ఆవిష్కరణ నిర్వహించారు. తిప్పరమల్లి రవితేజ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చలితో, అర్ధాకలితో అలమటిస్తున్న హాస్టల్ విద్యార్థులను ముందు ఆదుకోండి, మీరు కల కంటున్న అందమైన హాస్టల్ భవనాలను తీరిగ్గా నిర్మించుకోండి వైసీపీ పాలన లో సంక్షేమ హాస్టల్ విద్యార్థులు పౌష్టిక, నాణ్యమైన ఆహారానికి దూరమయ్యారన్నారు. చాలీ చాలని మెస్ ఛార్జీలతో కడుపు మాడ్చుకుంటున్నారు. దుప్పట్లు లేక చలికి వణుకుతూ విద్యార్థులు ఆర్తనాదాలు పెడుతున్నా వైసీపీ ప్రభుత్వంలో కనీస చలనం లేదన్నారు. దుప్పట్లు కూడా ఇవ్వలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉంది. ముఖ్యమంత్రి గారు... అందమైన భవనాల మాటేమో గానీ ముందు ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టండి, వేసుకునేందుకు బట్టలు, కప్పుకోవడానికి దుప్పట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగే నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రతి ఏడాది పెంచాలని గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 82ను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసింది. మూడేళ్లుగా మెస్ కాస్మోటిక్ చార్జీలను వైసీపీ ప్రభుత్వం పెంచింది లేదు.నాడు - నేడు కింద అందమైన భవనాలు కట్టిస్తామని బూటకపు వాగ్దానాలు చేయడం కాదు, టిడిపి ప్రభుత్వ హయాంలో హాస్టల్స్ సంక్షేమంను వైసీపీ హయాంలో హాస్టల్స్ దుస్థితి తో పోల్చుతూ నాడు - నేడు నిర్వహించాలన్నారు.హాస్టళ్లు ప్రారంభించి ఐదు నెలలు గడిచినా విద్యార్థులకు ఇంత వరకూ యూనిఫారంలు,దుప్పట్లు, కార్పెట్లు ఇవ్వలేదన్నారు. దుప్పట్లు లేక గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యార్థులు చలికి వణికి పోతున్నారన్నారు. గత మూడు సంవత్సరాలుగా హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేయక పోవడంతో హాస్టల్ భవనాలు వర్షాలకు తడుస్తూ ఉండటంతో విద్యార్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం.గత నాలుగు నెలలుగా మెస్ ఛార్జీల బిల్లులు రాకపోవడంతో వార్డెన్లు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే మెస్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి పాటిబండ్ల రాజశేఖర్,కుర్రా అయ్యప్ప, ఒంగోలు నియోజవర్గ అధికార ప్రతినిధి వరకాల జగదీష్ మరియు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనోజ్ చౌదరి అలుగుపల్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలతో ధాన్యం కొనాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై అధికారులు, రైస్ మిల్లర్లతో మంగళవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలుపై రూపొందించిన పోస్టర్లు ఫ్లెక్సీలను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎవరైనా తప్పుచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింద ొన్నారు. డిసెంబరు మొదటి వారం నుంచి రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని క్రమపద్ధతిలో ప్రక్రియ చేపట్టడానికి అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో సుమారుగా 5.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు ఉత్పత్తి చేస్తున్నారన్నారు. జిల్లాలో 89 రైస్ మిల్లులు ఉండగా, 79 మిల్లులు ద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నాయన్నారు. సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరుగాలం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ఆర్థిక చేయూత నివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 23 నుంచి సంబంధిత సిబ్బందికి శిక్షణలు ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు తదుపరి రవాణా కోసం వాహనాలు గుర్తించామని, హమాలీలను సిద్ధం చేశామన్నారు. అనంతరం రైస్ మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు, తదితరులు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎమ్ శ్రీలక్ష్మి, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వన సమారాధన

విశాలాంధ్ర-విను కొండ: కొండమెట్ల వద్ద గల అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి కార్యనిర్వా హక బాబా సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వన సమారాధన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. చిలక లూరిపేట వైసీపీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు ముఖ్య అతిథిగా పాల్గొని నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మక్కెన మాట్లాడుతూ ఇటువంటి మహత్తరమైన నరసింహస్వామి దేవాలయంలో నిత్య అన్నదానం ఎనిమిదేళ్లుగా నిర్వహిస్తూ ఎనిమిదవ వార్షిక మహోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఈ భారీ అన్నదానం కార్యక్రమం నిర్వాహకులు దేవస్థాన కమిటీని అభినందించారు. పట్టణ సీఐ అశోక్ బాబు, రూరల్ సీఐ ఎస్.రమేష్ బాబు, కమిషనర్ బి.శ్రీనివాసులు, ప్రత్యేకంగా పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. దేవస్థాన ప్రత్యేక బృందం నరసింహం, వెంకటేశ్వర్లు, రాము, మహిళ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని బోడి శంభుని వారి పాలెం గ్రామానికి చెందిన కీ.శే. యలవర్తి వీరాంజనేయులు జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించి, రూ.5వేలు విలువ కలిగిన క్యారియర్ను ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గుమ్మడి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పేద విద్యార్థి చదువుకు సీపీఐ సహాయం

విశాలాంధ్ర-చిలకలూరి పేట : ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు చదువుకు నేందుకు ఆర్థిక సమస్యలు అడ్డంకం కాకూడదనే ఉద్దేశంతో పేద విద్యార్థికి సీపీఐ పాఠశాల ఫీజులు చెల్లిస్తుందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. మంగళవారం చిలక లూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన సీపీఐ సభ్యులు బొంతా ఏసోబు పెద్ద కుమారుడు బొంతా సాగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో పాఠశాల ఫీజు కట్టలేకపోయాడు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నాయకులు విద్యార్థి చెల్లించవలసిన రూ.10 వేలు ఫీజును ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌కు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ సీపీఐ కార్యదర్శి పేలూరి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, నాయకులు నాయుడు శివకుమార్, బొంత భగత్ సింగ్, విద్యార్థి తండ్రి బొంతా ఏసోబు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరిం చాలని ఎస్టీయూ రాష్ట్ర కార్య దర్శి పోటు శ్రీనివాసరావు కోరారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సమావేశం మంగళవారం పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది. శీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం డీఏ, ప్రావిడెంట్ ఫండ్ లోన్, రిటైర్మెంట్, సరండర్ లీవ్ బకాయిలు గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో పెట్టడం తగదన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉండాలని, ఉద్యోగులే ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా పనిచేస్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జామీర్ బాషా, అంకమ్మరావు, ఏడుకొండలు, వెంకటస్వామి, రామాంజనేయులు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలోని కస్తూరి భా గాంధీ గిరిజన బాలికల విద్యాలయంలో జూనియర్ కాలేజీ ఎనిమిది నూతన గదుల నిర్మాణాలకు నాడు-నేడు ఫేజ్-2 క్రింద రూ.1.04 కోట్లు మంజూరయ్యాయి. దీనిలో భాగంగా తరగతి గదుల నిర్మాణాలకు యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద, ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్ మంగళవారం భూమిపూజ చేశారు. ఎంపీటీసీ కటకం గోపాల్, యకటీల బుచ్చిబాబు, టి.వెంకటేశ్వర్లు, పీఎంసీ ఛైర్మన్ బాణావత్తు మోతీలాల్ నాయక్, పాఠశాల స్పెషాలాఫీసర్ వేల్పుల దానమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి పల్నాటి వీరారాధన ఉత్సవాలు

విశాలాంధ్ర-కారంపూడి: పలనాటి వీరారాధన ఉత్సవాలు బుధవారం ప్రారంభమవుతున్నట్లు పలనాటి వీర్ల పీఠాధిపతి తరుణ్‌చెన్నకేశవ మంగళవారం తెలిపారు. ఎంతో దశాబ్దాల చరిత్ర కలిగిన వీరుల తిరుణాళ్లను వైభవంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తిరుణాళ్ల 5 రోజుల పాటు జరుగుతుందన్నారు.

స్వచ్ఛ సంకల్పానికి తోడ్పడాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-దుర్గి : ప్రతి ఒక్కరూ తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందించి స్వచ్ఛ సంకల్పానికి తోడ్పాలని ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్ కోరారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీసీ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన గ్రామ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు వికేంద్రీకృత గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐటీసీ సంస్థ మన ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడానికి వస్తే అధికారులు రాకపోవడం చాలా బాధాకరం, అధికారులు నిద్రవీడి స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని సూచించారు. సంస్థ గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు, జిల్లా రిసోర్స్‌పర్సన్ బొల్లయ్య మాట్లాడుతూ గతంలో మానవుని ఆయుష్షు వంద సంవత్సరాలు ఉండేదని, కలుషితాల వలన రోగాల బారిన పడి ప్రస్తుతం మన ప్రాణాలు యాభై, అరవై ఏండ్లకే ముగిస్తుందని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ శ్రీలక్ష్మీ, ఏపీఎం లక్ష్మి నారాయణ, శివప్రసాద్, ఏఈ వెలుగొండారెడ్డి, ఏసోబు, సురేంద్ర కుమార్, యానిమేటర్స్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి..

విశాలాంధ్ర-మాచర్ల : ఈ నెల 26 నుంచి మూడు రోజులపాటు రాజమండ్రిలో జరగనున్న బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ 7వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎండి భాషా కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ, కొమెరా వీరాస్వామి భవనంలో జరిగిన ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘ నాయకుల సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. భాషా మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా పోరాడినప్పుడే హక్కులను సాధించుకోవచ్చునన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికుల సంక్షేమం కరువైందన్నారు. కార్మిక, యువత ఉపాధికి కొత్త పరిశ్రమలు స్థాపించకపోగా ఉన్న పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దుర్మార్గం అన్నారు. ఇసుక కొరతతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డును పడ్డారన్నారు. ప్రధాని మోదీ, సీఎం జగన్‌మోహన్ రెడ్డిలకు కనువిప్పు కలిగేలా కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు భారీఎత్తున మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. సమావేశంలో పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు గాజుల చెన్నయ్య, సీపీఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల్లో శావల్యాపురానికి మూడో స్థానం

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను సమర్థవంతంగా నిర్వహించ డంతో జిల్లాలోనే శావల్యాపురం మండలానికి మూడో స్థానం లభించినట్లు ఎంఈవో మద్దిగుంట్ల సాంబశివరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల రిసోర్స్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 22 పాఠశాలలను రెండవ విడత నాడు-నేడు పనులకు ప్రభుత్వం ఎంపిక చేసి, అందుకు గాను రూ.4కోట్లు నిధులను కేటాయించిందని తెలిపారు.